క్లుప్తంగా

ఆర్థిక సాయం



పెర్కిట్(ఆర్మూర్): అనారోగ్యానికి గురైన తోటి విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. పెర్కిట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998–99 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న కొంగి జమున ఇటీవల అనారోగ్యానికి గురైంది. విషయం తెలుసుకున్న జమునతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తలా కొంత పోగు చేశారు. అనంతరం ఆమె చికిత్స కోసం రూ.44,500 నగదును గురువారం ఆర్థిక సహాయంగా అందజేశారు. పూర్వ విద్యార్థులు సంతోషమ్మ, రజిత, కల్పన, భోజలత, వైదేహి, లక్ష్మీ నారాయణ, అశోక్, భాస్కర్, మోహన్, భూమేశ్వర్, సృజన్, నరహరి, రవి, నరేష్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలూర్ వీడీసీ కార్యవర్గం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బార్ల ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులుగా నవనీత్, సంతోష్, కోశాధికారులుగా సుమన్, గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జాన్, రాములు ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని వీడీసీ సభ్యులు తెలిపారు.

'సహారా' బాధితులను ఆదుకోవాలి



ఆర్మూర్‌టౌన్: సహారా సంస్థలో డబ్బులు జమ చేసిన వారికి పేమెంటు త్వరగా చెల్లించాలని సహారా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూజిత అన్నారు. పట్టణంలో గురువారం సహారా ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలుగు కోట్ల మంది బాధితులు దరఖాస్తు చేసుకుంటే కేవలం రూ. 20 లక్షల మందికి రూ.10,000 చొప్పున ఇచ్చారన్నారు. మిగిలిన పేమెంటు చెల్లించాలన్నారు. నేతలు దాసు, నరేందర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి



ఆర్మూర్‌టౌన్: అనేక ఏళ్లుగా యానంగుట్ట వద్ద ఉంటున్న నిరు పేదల గుడిసేలకు ఇంటి నెంబర్ కేటాయించి, మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు కోరారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద పేదల ఇళ్లకు ఇంటి నెంబర్‌లు ఇవ్వాలని ధర్నా నిర్వహించి మున్సిపల్ మేనేజర్ హయుమ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం నాయకులు కుతాడి ఎల్లయ్య, రవి, భూమన్న సాయిలు, ఓంకార్, దండోగుల సాయిలు, నవిద్, కిషన్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పునరాలోచన చేయాలి



బాల్కొండ: రామగుండంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటులో జెన్‌కో, సింగరేణిల భాగస్వామ్యంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పోచంపాడ్‌లోని జల విద్యుదుత్పత్తి కేంద్రం వద్ద జెన్‌కో ఉద్యోగులు నిరసన తెలిపారు. జెన్‌కో స్వంతంగా నిర్మించాలని డిమాండ్ చేశారు.

రెంజల్ ఏవోగా సిద్ది రామేశ్వర్

రెంజల్(బోధన్): రెంజల్ మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారిగా సిద్ది రామేశ్వర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ డిప్యూటేషన్‌పై పని చేసిన లక్ష్మీకాంత్‌రెడ్డిపై స్థానిక సీడ్స్, పెస్టిసైడ్ డీలర్లు అవినీతి ఆరోపణలు చేయడంతో పాటు జిల్లా వ్యవసాయాధికారిపై కమీషనర్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా అధికారులు లక్ష్మీకాంత్‌రెడ్డి డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ బోధన్‌లోని ఏడీఏ పర్యవేక్షణలోని మట్టి నమూనాల కేంద్రానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎడపల్లి ఏవో సిద్ది రామేశ్వర్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.

ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ శివారుల్లో నుంచి దుర్గామాత శోభాయాత్రను నిర్వహించి మండపాల్లో ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిరోజు దుర్గాదేవి బాలా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. దుర్గామాత మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



ఆర్మూర్‌టౌన్: లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో..



ఎడపల్లి మండల కేంద్రంలో నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్తులు



ఆర్మూర్ పట్టణంలో దుర్గామాత విగ్రహాలను ఊరేగింపుగా మండపాలకు తీసుకువెళ్తున్న భక్తులు



కమ్మర్‌పల్లిలో దుర్గాదేవిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న వీడీసీ సభ్యులు



బాల్కొండ: నిమిషాంబ దేవీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



బోధన్ రూరల్: శ్రీ చక్రేశ్వర శివాలయంలో..ఉత్సవ కమిటీ సభ్యులు



సాలూర మండల కేంద్రంలో..



రుద్రూర్‌లో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి



నందిపేట కౌల్‌పూర్ ఆశ్రమంలో..

డీజేలకు అనుమతించకుంటే పస్తులే!



రుద్రూర్: డీజే సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వకపోతే తమ కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు వస్తాయని డీజే నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రూర్‌లో గురువారం వారు మాట్లాడారు. జీవనోపాధిని దెబ్బతీయవద్దని, పరిమిత శబ్దాలతో బాధ్యతాయుతంగా డీజే సౌండ్ సిస్టం నడుపుతామని, నిషేధించకుండా అనుమతించాలని వారు కోరారు. డీజే నిర్వాహకులు వెంకట్, భాస్కర్, దినేష్, దిగంబర్, శంకర్, సాయిరాం, మాధవ్, కిరణ్,రాజు, జావిద్, ఆమిర్ పాల్గొన్నారు.

8న భీమ్‌గల్‌లో చెస్ టోర్నీ

బాల్కొండ: భీమ్‌గల్ మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 8న చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.199. గెలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 2 వేల నగదు ఇస్తామన్నారు. అసక్తి గల వారు 7337422540 కు ఫోను చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ సంబురాలు



బోధన్ పట్టణ శివారులోని రుద్ర వెంచర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. గురువారం ప్రధాన కూడళ్ల వద్ద రంగురంగుల బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడి పాడారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



రాణాకలాన్‌లో..



కోడిచర్లలో..



సాలూర మండలంలోని హున్స గ్రామంలో..



బోధన్ పట్టణంలోని జంగం గల్లీలో..

నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలి



జక్రాన్‌పల్లి: గ్రామ స్థాయిలో ప్రజలకు మంచి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వాటర్‌మెన్‌లపై ఉందని మిషన్ భగీరథ ఎస్ఈ రాజేందర్ కుమార్ సూచించారు. గురువారం అర్గుల్‌లో గల మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో వాటర్‌మెన్‌లకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఆయన అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. వాటర్ గ్రిడ్ ఈఈ నరేష్, డీఈఈ గంగారాం, ఏఈ మోహన్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్, ఎంపీడీవో సతీష్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

పైపులైనింగ్‌పై అవగాహన



నవీపేట: యంచ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌లో వివిధ గ్రామాలకు చెందిన వాటర్‌మెన్‌లకు శిక్షణ తరగతులను డీఈఈ మున్నీ నాయక్ గురువారం ప్రారంభించారు. తాగునీటి సరఫరాలో భాగంగా పైపులైనింగ్ విధానంపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ఏఈ శర్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాము తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా వివరాలు నమోదు చేయాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబాల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రెండో వార్డును పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్, రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆర్మూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిజిటల్ కార్డుతో అర్హులైన వారికి పథకాలు అందుతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్‌లు కృష్ణ, అహ్మద్ హెసున్, రమేష్, ఆనంద్, సంతోష్, ఎంపీడీవో సాయిరాం, కౌన్సిలర్ ఖాందేష్ సంగీత, నాయకులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న కలెక్టర్ హన్మంతు

డీజేలకు అనుమతి లేదు

రుద్రూర్/బోధన్‌టౌన్: డీజేల వల్ల శబ్ద కాలుష్యం విపరీతంగా పెరిగి వృద్ధులు, చిన్న పిల్లలు అస్వస్థతకు గురవుతున్నందున డీజే సౌండ్ సిస్టం వినియోగాన్ని అనుమతించడం లేదని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బోధన్ పట్టణ, రుద్రూర్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో గురువారం డీజే యజమానులు, దుర్గాదేవి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా డీజేలకు బదులు ఇతర ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఐ జయేష్ రెడ్డి మాట్లాడుతూ.. డీజే నిర్వాహకులు లైసెన్స్‌లు ఉండాలని, నియమ నిబంధనలు పాటించాలన్నారు. అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎస్సై సాయన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి

రుద్రూర్: నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఈ నెల 4న జరిగే పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ బహిరంగ సభకు వర్ని, కోటగిరి, రుద్రూర్, మోస్రా, చందూర్, పోతంగల్ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు వస్తున్నందున ర్యాలీతో స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కర్కె అశోక్, నిస్సార్, పార్వతి ప్రవీణ్, పట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి

పెర్కిట్(ఆర్మూర్): టీపీసీసీ చీఫ్‌గా నియమితులైన తర్వాత మొదటిసారి జిల్లాకు వస్తున్న మహేశ్ కుమార్ గౌడ్‌కు స్వాగతం పలకడానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడారు. అనంతరం పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా రేగుల్ల సత్యనారాయణ, డైరెక్టర్లుగా అల్లకొండ హరీష్, మహేందర్, దోండి రమణ, తక్కె శ్రీనివాస్, గ్యాస్ భోజన్న, నారాయణ రెడ్డి, కిషన్ గౌడ్, ఖాందేశ్ సత్యం నియమితులయ్యారు.



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



మాక్లూర్: ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కల్లెడిలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేవైఎం మండల అధ్యక్షుడు గంగోల్ల ప్రశయ్ తేజ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు మీరా అనిల్ కుమార్, సిరికొండ సాయికుమార్ మండల కమిటీ, గ్రామ కమిటీ నాయకులు వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

బోధన్‌టౌన్/బోధన్‌రూరల్: ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం చేపట్టిన సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సబ్‌కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన బోధన్ పట్టణంలోని 25వ వార్డు రాకాసీపేట్ కాలనీ, బోధన్ మండలంలోని లంగ్డాపూర్ గ్రామంలోలో సర్వే నిర్వహించారు. సర్వేను సబ్‌కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. సర్వే తప్పులు దొర్లకుండా నిర్వహించాలని, సందేహాలుంటే తహసీల్దార్‌ను లేదా తనను సంప్రదించాలని పేర్కొన్నారు. సర్వేలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, కమిషనర్ వెంకట నారాయణ, ఆర్ఐ వరుణ్, తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీవో మధుకర్, టీపీసీసీ డెలిగేట్, మాజీ ఎంపీపీ గంగాశంకర్ ఉన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ వికాస్ మహతో

ఆలయంలో చోరీకి యత్నం

బోధన్‌టౌన్: పట్టణ శివారులో ఉన్న బొర్ర వినాయకుడి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని ముగ్గురు చోరీకి యత్నించారు. ఆలయ గేటు తాళం పగులగొట్టి లోపలికి వెళ్లగా గమనించిన స్థానికులు రావడంతో ఇద్దరు పరారయ్యారు. ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు వినతి

బోధన్: కల్దుర్కి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి పాఠశాల హెచ్ఎం, ఎంఈవో నాగయ్య వినతి పత్రం అందించారు. గురువారం కల్దుర్కిలో సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించారు. ప్రస్తుతం పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 350 మంది ఉండగా, ఇందులో 80 మంది పదో తరగతి విద్యార్థులున్నారని వివరించారు. పరీక్షలు రాసేందుకు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెంటాకుర్దుక్యాంప్ జెడ్పీహెచ్ఎస్‌కు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. పాఠశాలకు 4 అదనపు గదులు కూడా కేటాయించాలన్నారు.

పట్టుదలతో టీచర్ కొలువును పట్టాడు



కీని రాకేశ్

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రానికి చెందిన యువకుడు కీని రాకేశ్ డీఎస్సీ ఫలితాల్లో టీచర్ కొలువు కొట్టాడు. ఎస్జీటీ తెలుగు మీడియంలో 72.27 మార్కులతో జిల్లాలో 124 ర్యాంకును సాధించాడు. రాకేశ్ 2017లో మొదటిసారి డీఎస్సీ పరీక్ష రాసి కొద్ది మార్కులతో ఉద్యోగాన్ని మిస్సయ్యాడు. రెండో ప్రయత్నంలో టీచర్ కొలువుకు సులభంగా ఎంపికయ్యాడు. ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు శంకర్, లక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ విద్యార్థి



రవళిక

బాల్కొండ: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రవళిక జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్‌జీఎఫ్ అండర్–17 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో గద్వాల్‌లో జరగబోయే పోటీల్లో పాల్గొంటుందని పీడీ ముత్తెన్న తెలిపారు. విద్యార్థినిని అభినందించారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ఆర్డీవో రాజా గౌడ్ గురువారం పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆర్డీవో సూచించారు. ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్మూర్ నృత్యకారిణుల ప్రతిభ

పెర్కిట్: ఆర్మూర్ పట్టణానికి చెందిన నటరాజ నృత్యానికేతన్ కళాకారులు ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సాధించారు. మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్‌లో బుధవారం 155 మంది కళాకారులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్లు కె అరవింద్, నలంద, కేవీ రమణ రావు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	బహిర్భూమి (తెలుగు) - 10.50, మిస్టర్ సెలబ్రిటీ (తెలుగు) - 1.30 చిట్టిపొట్టి - 4.15 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 7.15 సత్యం సుందరం - 10.30
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	కాళి (తెలుగు) - 11.05 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్) - 1.15, దక్షిణ (తెలుగు) - 4.30, దేవర - 7.00, రామ్‌నగర్ బన్నీ - 10.35
స్క్రీన్-4 –	స్వగ్ (తెలుగు) - 12.00, 3.20, 6.40, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్1 - 12.55 4.10,
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 సత్యం సుందరం - 1.40 7.30 రామ్‌నగర్ బన్నీ -4.30 10.30
స్క్రీన్-3	స్వగ్(తెలుగు)- 10.25 1.30 7.30 10.30 దక్షిణ(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-2	స్వగ్(తెలుగు)-12.25 7.00 జోకర్ ఫోలి ఏ డేయస్ (ఇంగ్లీష్)-3.45 సత్యం సుందరం(తెలుగు)-10.20
స్క్రీన్ -3	జోకర్ ఫోలి ఏ డేయస్(ఇంగ్లీష్)-12.35 6.00 9.15 కాళి(తెలుగు)- 3.50
స్క్రీన్ -4	బహిర్భూమి(తెలుగు)-11.05 మిస్టర్ సెలబ్రిటీ(తెలుగు)-1.45 చిట్టిపొట్టి(తెలుగు)-4.30 దక్షిణ(తెలుగు)-7.30 రామ్‌నగర్ బన్నీ(తెలుగు)-10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	స్వగ్(తెలుగు)
నటరాజ్	సత్యం సుందరం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)